తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
28 ఏప్రిల్ 2024

పేజీలు : 08





# ప్చ్.. కోట్ల ప్రాపర్టీ జస్ట్ మిస్..

## 106 ఎకరాల అటవీ భూమి మింగేసే కుట్ర

భూపాలపల్లి భూములపై రాజకీయ పార్టీ నేతలు ప్రత్యేక నజర్ వేశారు.. ప్రైవేటు, ప్రభుత్వ భూములను కాజేసేందుకు తిమింగలాల మాదిరిగా కాచుకుని చూస్తున్నారు.. ఎప్పుడు అదును దొరికితే అప్పుడు సమయానుకూలం చూసి లోపలేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి.. అధికారులు, లీడర్లు కుమ్మక్కయితే చాలు ఎలాంటి భూమి నైనా కాజేయవచ్చు, ఎలాంటి పని అయినా సులువుగా చేసుకోవచ్చు అనే రీతిలో ఇక్కడ వ్యవహారాలు నడుస్తున్నాయి.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఈ ప్రాంతంలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి..భూపాలపల్లి అటవీ శాఖకు చెందిన 106.34 ఎకరాల భూమిని కాజేసేందుకు కుట్ర చేయడం, దానికి అధికారులు సపోర్టుగా నిలవడం లాంటి సంఘటనలు ఇటీవలే వెలుగులోకి వచ్చాయి. సుమారు రూ.400 కోట్ల విలువైన ఫారెస్టు భూమిని కాపాడాల్సిన భూపాలపల్లి జిల్లా అధికారులు ఆ ప్రాపర్టీ ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినదేనని తప్పుడు నివేదికను కోర్టుకు అందజేశారంటే, ఆ అధికారులు ఎంతకు అమ్ముడుపోయారు, దాని వెనుక అసలు కథ ఏంటనే అనుమానాలు జిల్లావ్యాప్తంగా పెల్లుబుకుతున్నాయి.. పథకం ప్రకారం తెరవెనుక లీడర్లు ఉండి, బినామీలను ముందుపెట్టి అధికారులతో కుమ్మక్కై అటవీ భూమిని కాజేసేందుకు కుట్రపన్నారు.. కోట్ల రూపాయల విలువగల ఆ భూమిని ఓ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేజిక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేయడం, దానికి కోర్టులో స్థానిక అధికారులు ప్రైవేటు వ్యక్తులకే అనుకూలంగా కోర్టులో అఫిడవిట్‌లు దాఖలు చేయడం లాంటి విషయాలు బయటకి రావడంతో జిల్లాలో తెర వెనుక భారీ కుంభకోణాలు జరుగుతున్నాయనే విషయాలు బయల్పడుతున్నాయి.. దీనిపై కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రత్యేక దృష్టి సారించింది.

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):



- చెంపపెట్టులా సుప్రీంకోర్టు తీర్పు..
- భూపాలపల్లి భూములపై బడా నేతల నజర్..
- ముందు వరుసలో బినామీలు.. తెర వెనుక లీడర్లు..
- అధికార పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్న అధికారులు..
- జిల్లాలో చర్చనీయాంశంగా మారిన లీడర్లు, అధికారుల తెరచాటు చేష్టలు..



### అక్రమార్కులకు చెంపపెట్టులా సుప్రీంకోర్టు తీర్పు..

ఒకప్పటి కుగ్రామం భూపాలపల్లి అనతికాలంలోనే నియోజకవర్గంగా, ఆ తరువాత జిల్లాకేంద్రంగా ఎదిగింది. ఇక్కడ బొగ్గు నిక్షేపాలు, అటవీప్రాంతం ఎక్కువగా ఉండడం కలిసొచ్చినట్లయింది. భూపాలపల్లి జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడి భూములకు రెక్కలు వచ్చాయి. కాగా భూపాలపల్లి శివారులోని కొంపెల్లిలో ఉన్న అటవీ భూముల వివాదంపై సుప్రీంకోర్టు ఇటీవల వెల్లడించిన తీర్పుతో ఇక్కడి భూదందాలో కొత్త కోణం బయట పడింది. ఏకంగా 106.34 ఎకరాల అటవీ భూమిని కాజేసేందుకు అప్పటి బీఆర్ఎస్ లీడర్లు, అధికారులు కలిసి ఆడిన నాటకం బట్టబయలై చర్చనీయాంశంగా మారింది. అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ఏకంగా కబ్జాదారులకు అనుకూలంగా హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు అప్పట్లో పని చేసిన కలెక్టర్లు, అధికారులు నివేదికలు ఇచ్చారు. ఒక బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఒత్తిడితోనే ఇది జరిగిందని స్థానికంగా ప్రచారం జరుగుతుంది. తమకు అడ్డు లేకుండా, కోరినట్లు నివేదికలు తయారు చేయించేందుకు అప్పట్లోనే ఇద్దరు అటవీ అధికారులను కూడా రాజకీయ జోక్యంతో బదిలీ చేయించి నట్లు తెలుస్తుంది. కొంపెల్లి గ్రామ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ లో గల సర్వే నెంబర్ 171 లో ఉన్న 106.34 ఎకరాల భూమి పై హక్కులు తనవేనని మిగతా 2లో..

## అట్టడుగు వర్గాల కోసమే నా తపన



- బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 (జనం సాక్షి) : భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అట్టడుగు వర్గాల అభివృద్దే నా ధ్యేయమని బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం ప్రచారంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్, లింగంపల్లి, కొన్ని, బచ్చన్నపేట, కట్కూరు, కేసిరెడ్డిపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలోని పద్మశాలీ భవన్లో పద్మశాలిల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్నవి కల్లబొల్లి మాటలని అభివృద్ధి అంటే శాంపిల్స్ కాదని ఎద్దేవ చేశారు. అదే నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో శాశ్వత అభివృద్ధి పనులు ఉంటాయని పద్మశాలిలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి మిగతా 2లో..

## యువతకు ప్రేరణగా నిలవాలి

- దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటుహక్కు తప్పక వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి




ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 27(జనంసాక్షి) : దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడబ్లూ డిఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, సిడిపిఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

**● కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**ఏటూరునాగారం, ఏప్రిల్ 27(జనంసాక్షి) :** మండల కేంద్రములోని మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మలోత్ కవిత ఎంపి గా గెలిచి ములుగు నియోజక వర్గం లో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు అని గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడని మీరు, కన్నాయి గూడెం లో మాట్లాడటం విడురంగ ఉంది అన్నారు. వరదలు వచ్చినపుడు ని మొఖం గ్రామీణ ప్రాంతం ఎక్కడ కనపడింది. ప్రభుత్వం వచ్చి 4 నెలలు అవుతుంది ఈలోపు ఎన్నికలు కోడ్ వచ్చింది, 5 గ్యారింటీలు అమలు చేయడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ నీ మా అభ్యర్థిని విమర్శిస్తారా మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోయారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి మా నాయకులు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పోరాటాల ఫలితంగా ఈ రోజు గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల, ములుగు మున్సిపాలిటీ, మల్లంపెల్లి మండలం సాధించుకున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించింది సుమారు 300 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు భవనాలు, సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రజల ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 గ్యారంటీ లు అమలు చేశాం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తాం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఇష్టమున్నట్లు మాట్లాడితే ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం బలరాం నాయక్ కేంద్ర మంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**నూగూర్ వెంకటా పురం ఏప్రిల్ 28(జనం సాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్త గూడెం లోని వాడగూడెం గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాల దగ్గర చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. బెస్తగూడెం లోని వాడగూడెం గ్రామంలో యువకులు రక్త దానం శిబిరం ఏర్పాటు చేసి ఏటూరునాగారం ప్రభుత్వాఆసుపత్రి 11 యూనిట్ల రక్తం దానం చేశారు . బెస్త గూడెం యూత్ స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసినందుకు చేయూత పౌండేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో చేయూత పౌండేషన్ అధ్యక్షులు చిడెం సాయిప్రకాష్, జనగాం ప్రభాకర్, వాడగూడెం యువత, ఏటూరునాగారం ఆసుపత్రి సిబ్బంది మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# బేలలో డిగ్రీ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



**బేల, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని బేలలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్‌రావు కోరారు. శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# ఆడబిడ్డని ఆదరించి.. భారీ మెజార్టీతో గెలిపించండి



**కోమరంభీం(జనం సాక్షి) :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ను బారి మెజారిటీ తో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. బేజ్జూర్ మండల కేంద్రం లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు ఎలక్షన్ కోడ్ అయిన తర్వాత రైతు రుణమాఫీ కూడా చేస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వంతో ఎలాంటి అభివృద్ధి జరగదని అన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటామని ప్రజాసేవకే మా జీవితం అంకితం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప, సిర్పూర్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ మాట్లడుతు గతంలో చేసిన తప్పు మళ్ళీ జరగకుండా ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిర్పూర్ నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. అనంతరం పలు గ్రామాల నుండి పలు పార్టీలోని కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని కండువా కప్పి మంత్రి సీతక్క ఆహ్వానిం చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనే రు కృష్ణారావు. మాజీ జెడ్పి చైర్మన్ గణపతి. జిల్లా కో ఆప్షన్ సభ్యులు సిద్ధిక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**పెద్దవంగర ఏప్రిల్ 27(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దిశగా బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషిచేసిన మహా నాయకుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారేనని ఈదురు ఐలయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు తరువాత స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో రేపు వరంగల్ లో జరగబోయే కెసిఆర్ రోడ్ షో ను మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ నాయకులు శ్రీరాం సుధీర్ ,సుదగాని మనోహర్, కనుకుంట్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య,కృష్ణమూర్తి, కేశవబోయిన కుమార్, బానోత్ శ్రీను, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్చ్... కోట్ల ప్రాపర్టీ జస్ట్ మిస్...

మహ్మద్ అబ్దుల్ ఖాసిం అనే వ్యక్తి 1985లో వరంగల్ జిల్లా కోర్టులో కేసు వేశారు. 1994లో అటవీ శాఖకు అనుకూలంగా జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. దీనిని సవాల్ చేస్తూ ఖాసిం.. 1994లో హైకోర్టులో అప్పీలు చేయగా, 2018లో హైకోర్టు కూడా అటవీశాఖకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీనిపై ఖాసిం మరోసారి 2021లో హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ విషయంపై అఫిడవిట్ దాఖలు చేయమని అప్పట్లో రెవెన్యూ శాఖను హైకోర్టు ఆదేశించింది. జిల్లా రెవెన్యూ అధికారులైన కలెక్టర్ తదితరులు అప్పటి ప్రభుత్వంలో కొందరితో కుమ్మకై ఈ భూమి ప్రైవేట్ వ్యక్తులకే చెందుతుందని అఫిడవిట్ దాఖలు చేశారు. దీంతో సదరు భూమి ప్రైవేటు వ్యక్తిదేనని హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఆ భూమి ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాల్సి వచ్చినప్పటికీ, ఆటవీశాఖ అధికారులు అప్రమత్తమై హైకోర్టు తీర్పుపై 2021 మే నెలలో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవు పిటిషన్ ఫైల్ చేసింది. సుప్రీంకోర్టు ఈ పిటిషన్ పై వాదనలు విన్న అనంతరం మరోమారు కలెక్టర్ నుంచి అఫిడవిట్ కోరింది. అయితే స్థానిక కలెక్టర్ ఈ భూమి సదరు ప్రైవేటు వ్యక్తికే చెందుతుందని మరోమారు అఫిడవిట్ అందజేశారు. అటవీశాఖ ఆ భూమి తమదని వాదిస్తుంటే, కలెక్టర్ ఆ భూమి ప్రైవేట్ వ్యక్తిదేనని చెప్పడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎస్ దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసుపై దృష్టి సారించి, సుప్రీం కోర్టులో కలెక్టర్ సమర్పించిన అఫిడవిట్ ను ఉపసంహరింపజేసినట్లు తెలిసింది. ఇక్కడే కథ అడ్డం తిరిగింది. ఈ భూమి ఫారెస్ట్ కు చెందినదేనని ఫిబ్రవరి 8న సీఎస్ అఫిడవిట్ దాఖలు చేయగా, సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. 106.34 ఎకరాల ఈ భూమి అటవీ శాఖకే చెందుతుందని స్పష్టం చేస్తూ చెంపపెట్టులాంటి తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా అఫిడవిట్లను దాఖలు చేసిన అధికారులపై దర్యాప్తు జరిపి, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కూడా ఆదేశించింది. ఆక్రమణదారుపై, ప్రభుత్వంపై రూ.5 లక్షల చొప్పున జరిమానా విధించింది. ఆక్రమణదారులతో చేతులు కలిపిన అధికారులపై విచారణ జరిపి, వారి నుంచి ప్రభుత్వం జరిమానా రికవరీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తెలపడం గమనార్హం.

**కోర్టు తీర్పుతో బెడిసికొట్టిన కబ్జా వ్యవహారం..**

సుప్రీంకోర్టు తీర్పుతో కబ్జాదారుల పన్నాగం బెడిసికొట్టినట్లయింది. కాంగ్రెస్ సర్కారు దృష్టి సారించి దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగులోకి రానున్నాయి. సుమారు 400 కోట్ల విలువైన భూపాలపల్లి అటవీ భూమిపై కన్నేసిన నేతలు ఎవరు.. సహకరించిన అధికారులు ఎవరు.. తెరవెనుక ఎవరెవరి హస్తం ఉంది అనే విషయాలు తెలియాల్సి ఉంది. వేల కోట్ల రూపాయలు విలువల చేసే ఆ భూమిని ఓ ఆ సామి పేరుతో కబ్జా చేసేందుకు ప్రయత్నించడం, వారికి అనుకూలంగా అధికారులు వ్యవహరించడం, వాటిని చూసి హైకోర్టు ప్రైవేటు వ్యక్తులదే అని తీర్పు చెప్పడంతో ఇక ఆ 106.34 ఎకరాల భూమిని అటవీశాఖ కోల్పోయి ఉండేది. కబ్జాదారులు ఆ భూమి దక్కితే ఎగిరి గంతేసేవారు. కానీ అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై సుప్రీంకోర్టుకు వెళ్లడం, రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు లేకపోవడం ఆ విలువైన భూమి అటవీశాఖకు దక్కిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. సుప్రీంకోర్టు నుండి చెంపపెట్టులాంటి తీర్పు రావడంతో ఈ ప్రాంత మేధావివర్గాలు, ఫారెస్టు అధికారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏకంగా 106.34 ఎకరాల భూమిని కాజేసేందుకు ప్రయత్నించిన వారికి రూ. 5 లక్షల జరిమానా విధించడం, ఈ విషయంలో దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరడంతో ఈ కబ్జా వ్యవహారం వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయాలు తేటతెల్లం కానున్నాయి. ఈ వ్యవహారంలో భూపాలపల్లి నాయకులు ఎవరున్నా వారి రాజకీయ మనుగడను దెబ్బతీస్తుందని, భవిష్యత్తులో ప్రజాదరణ కోల్పోవడం ఖాయమని పలువురు రాజకీయ మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

# అట్టడుగు వర్గాల కోసమే నా తపన

దేశంలోనే హ్యాండ్లూమ్ డేగా ప్రకటించిన ఘనత మోడీదే అన్నారు. ఇప్పటికి కూడా పద్మశాలి కుటుంబాలకు 90% సబ్సిడీ మీద రుణాలు ఉన్నాయన్నారు. ఎన్నో దేశాలకు భారతదేశ సంస్కృతి మరియు చేనేత గురించి వివరించి పద్మశాలిల అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి మోడీనని అన్నారు. నేను బిఆర్ఎస్ ఎంపీ ని అయినా నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎయిమ్స్ హాస్పిటల్ ని. జనగామలో మాత శిశు ఆసుపత్రిని ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు బీసీ బిడ్డనైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకి పంపితే బీసీ సమస్యల మీద పద్మశాలి సమస్యల మీద కొట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీజాడి బీరప్ప. జనగామ ఇన్చార్జి లింగాల హరికృష్ణ గౌడ్. సిద్దిపేట జిల్లా బిజెపి మహిళా నాయకురాలు తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయండి

- వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి




**వరంగల్ ప్రతినిధి: ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** మెప్మా సిబ్బంది పోలింగ్ శాతం పెంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపధ్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గపరిధి 106%-%వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబంధించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా శనివారం కాకతీయ మెడికల్ కళాశాల (కేఎంసి) సెమినార్ హాల్లో (రిసోర్స్ పర్సన్) ఆర్ పి లకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తేవడానికి కళాజాత బృందాల సహకారం తో ఆట పాటలు రంగోలి పోటీలు, మెహందీ, ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నామని, వీటి అంతిమ ఉద్దేశం పోలింగ్ శాతం పెరగడం కోసమేనని, ఆర్ పి లకు క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉంటాయని, ఓటరు స్లిప్పులు అందజేసే ప్రక్రియ లో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి వారిని పోలింగ్ కార్యక్రమం లో భాగస్వాములను చేయాలని అన్నారు. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో మెప్మా సిబ్బంది ప్రధానంగా ఆర్ పి లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) ను ఉల్లంఘించడానికి వీలు లేదని వివిధ రాజకీయ పార్టీలు నిర్వహించే ఎన్నికల ర్యాలీలలో సమావేశాలు పాల్గొనడానికి అనుమతి లేదని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ పి లతో పాటు సమావేశం లో పాల్గొన్న అధికారులు సిబ్బంది చేత ఎన్నికల ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు. సెమినార్ హాల్ నుండి మెడికల్ కళాశాల ప్రధాన ద్వార కాకతీయ కళా తోరణం వరకు ఎన్నికల అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మా పిడి బద్రు నాయక్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వరరావు టి ఎం సి రమేష్, మెప్మా సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలి

- పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా కోరారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని టేకుమట్ల మండలంలోని గరిమిళ్లపల్లి, రేగొండ మండల పరిధిలోని చెన్నాపూర్ లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఉన్న నగదును స్వాధీనం చేసుకోవాలని, అనుమానాస్పద వాహనాల పట్ల, వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటల నిరాటంకంగా తనిఖీలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

# ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సన్నద్ధత చాలా ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం పోలింగ్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, బిసి, ఎస్సి సంక్షేమ, మహిళ సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మే 13 న జిల్లాలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో భూపాలపల్లి నియోజక వర్గంలో 317 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగనున్నదని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవోలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి అల్పాహారం, భోజనం, స్నాక్స్, వసతి, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆహార పదార్థాల తయారీలో అన్ని జాగ్రత్తలు పాటించాలని, నాణ్యత ఉండాలన్నారు. అంతే కాకుండా పోలింగ్ కేంద్రాలలో కావలసిన మౌలిక వసతులను తహసిల్దార్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంటు, క్యూ లైన్ లో ఫ్యాన్స్ సౌకర్యం, పోలింగ్ కేంద్రంలో సక్రమంగా వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వయోవృద్ధులకు, వికలాంగులకు ర్యాంపు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటర్లను క్యూ లైన్ లో ఎక్కువ సేపు నిలబడకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి 14 రకాల వస్తువులతో ఒక ప్రత్యేకమైన వైద్య కిట్టు ను అందించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత సిబ్బందికి రవాణా సౌకర్యం కల్పనకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి టాస్క్ ఎంతో జాగ్రత్తగా బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. మే 1,2,3 తేదీల్లో పిఓలు, ఏపీఓలు, ఓపీవోలకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో సిబ్బంది నింపాల్సిన ఫారాలపై అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డీఓ మంగిలాల్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

సిఐ మహేందర్ రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సిఐ మహేందర్ రెడ్డి అన్నారు, శనివారం మండలంలోని గుడికుంట తండా, నరసింగపురం తండాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు, మండలంలో మొత్తం 60 పోలింగ్ కేంద్రాలు ఉండగా, నూతనంగా రెండు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో మొత్తం 62 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సౌకర్యార్థం త్రాగునీటి వసతులు, దివ్యాంగులకు వృద్ధులకు రాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు, ఆయన వెంట ఎస్సై మోడెం సాయి ప్రసన్న కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 27 , (జనం సాక్షి ) :** మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించ బడిన స్టేషన్ ఘన్పూర్ , చాగల్ , శివుని పెల్లి పోలింగ్ కేంద్రాలను శనివారం పార్లమెంట్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్ చంద్ పరిశీలించారు. స్టేషన్ ఘన్పూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్ట్రాంగ్ రూంలు పరిశీలించారు. ఈ సందర్భంగా బండారి స్వాగ త్ రన్వీర్ చంద్ సలహాలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) జనగామ బండారి స్వాగత్ రన్వీర్ చంద్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, చిల్పూర్ ,తాసిల్దార్ రఘునాథపల్లి, ఏసిపి ఘన్పూర్ భీమ్ శర్మ, సీఐ ఘన్పూర్ రాజు, ఎస్ ఐ ఘంపూర్ నాగరాజు, ఆర్ఐ రవీందర్,ఆర్ఐ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత



**నూగూర్ వెంకటాపురం, ఏప్రిల్ 28(జనం సాక్షి):** బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని మహబూబా బాద్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. శనివారం నాడు వెంకటాపురం మండలంలోని టిఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి జరిగిందని అన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందన్నారు. పేదల సమస్యలు తీరాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుని లాగా ముందుండి పని చేయాలని కోరారు. పేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకుండా ఒక పెద్ద దిక్కుగా కళ్యాణ లక్ష్మి లాంటి సంక్షేమ పథకాలతో పేదలని ముందుకు నడిపి ఘనత కూడా కెసిఆర్ ప్రభుత్వం ఉంది అని తెలిపారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి పేదల పక్షాన మాట్లాడే గొంతుకుల నేను ఉంటానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడపర్తి నరసింహామూర్తి. వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు,చీడెం రవి,మురళీ,తాతారావు, అట్టం,సత్యనారాయణ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



**చిట్యాల ఏప్రిల్27 (జనంసాక్షి) :** ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బండి తిరుపతయ్య, తోట చంద్రమౌళి కుటుంబాలను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ లో మే డే పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ ఈస్ట్, ఏప్రి ల్ 27 (జనం సాక్షి)** కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక ,ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 138వ మే డే ను జరపాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది.ఈ పిలుపును జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు ఖిలా వరంగల్ మధ్య కోటలో కార్మిక నాయకులు కార్యకర్తలు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ, నేడు దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాల స్థాపన హక్కు ఉద్యోగ భద్రత ఉపాధి కల్పన హక్కులను హరించి వేస్తున్నదని ఆయన విమర్శించారు.అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం పోరాడి అమరులైన కార్మికులను స్మరించుకుంటూ ఈ మేడేను జరుపుకోవాలని జిల్లా కార్మిక వర్గాన్ని కోరారు.అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్ )రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తన బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానా లపై పోరాడుతున్న కార్మిక రైతాంగ ఇతర వర్గాల ప్రజలపై అణిచివేత కొనసాగిస్తున్నదని ఆయన తెలిపారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా స్వతంత్ర పాలస్తీనా రాజ్యం కోసం కోసం పోరాడుతున్న ప్రజలకు సంఘీభావంగా ఈ మేడేను జరుపుకోవాలని ఆయన కార్మిక వర్గమును కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గద్దల ప్రభాకర్ , మన్నె నారాయణ, ఏలియా, రాజు ,ఎండి అక్బర్ ఇనుముల కృష్ణ బండి చంద్రమౌళి గంద్రతి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)** వరంగల్ నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి శనివారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మేయర్ గుండు సుధారాణి హైదరాబాదులోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు మేయర్ సుధారాణి పేర్కొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 27 , (జనం సాక్షి ) :**చి లూ ఎర్ మండల కేంద్రంలోని చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవ స్థానము నందు శని వారం శ్రీ స్వామి వారి వార కళ్యాణము అర్చకులు వేద మంత్రోచరణలతో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహి ంచా రు. దేవాలయానికి వచ్చిన భక్తులు కళ్యా ణాన్ని కన్నులపండుగగా తిలకించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.శ్రీ స్వామివారి కళ్యాణానంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న , ప్రధాన అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీ రంగా చార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, కృష్ణ, శేఖర్, మహేష్, అన్నదాన దాతలు మహబూబాబాద్ వాస్తవ్యులు ప్రతాపని శ్రీధర్ -నవత, లక్ష్మీ దేవిప్య , విశ్వనాథం, శ్యారాజభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువులు సాధించి భవిష్యత్తు తీర్చిదిద్దుకోండి

### స్టడీహాల్ కి ఇంకా వసతులు పొడగిస్త

### మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మెన్ మోహన్ రావ్ పటేల్



**భైంసా ఏప్రిల్ 27 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా యువత కొలువులు సాధించి తమ భవిష్య త్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్,బిజెపి జాతీయ కార్య వర్గ సభ్యులు మోహన్ రావ్ పటేల్ అన్నారు.శనివారం పట్టణం లోని మోహన్ రావ్ స్టడీహాల్లో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పలువురు కృతజ్ఞత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావ్ పటేల్ నీ సన్మానించారు.అనంతరం మాట్లాడారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మాకు దూర బావ పరిస్థితిలను తప్పించి,ఉచిత స్టడీ హాల్ ని ఏర్పాటు చేయడం అభినదనియమని పేర్కొన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా సుధీర్ కుమార్ ను లక్ష మెజార్టీతో గెలిపించుకుంటాం

### నేడు కెసిఆర్ రోడ్ షో జయప్రదం చేయాలి

### 4 వ క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్27 ,(జనం సాక్షి** :వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుం టామని, ఆయన గెలుపుకై నేడు వరంగల్ బిఆర్ ఎస్ ఎంపీ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ షోకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నార ని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని 4 వ క్లస్టర్ ఇంచార్జ్, జనగామ జిల్లా మాజీ దిశా కమిటీ సభ్యుడు మాలోతు రమేష్ నాయక్ కోరారు.శనివారం 4వ క్లస్టర్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి రోడ్ షో కార్యక్రమనీకినేడు కేసీఆర్ వరంగల్ విచేయుచున్నారు కావున 4 వ క్లస్టర్ లో రాష్ట్ర కార్యదర్శి ఏడవెల్లి కృష్ణా రెడ్డి ,మండల కో ఆర్డినేటర్, జనగాం యాదగిరి , 4 వ క్లస్టర్ ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్య ంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ కడియం శ్రీహరి కి కేసీర్ చాలా అవకాశాలు ఇచ్చారని టికెట్ వచ్చాక కూడా కాంగ్రెస్ లోకి పోవడం తో కడియం శ్రీహరి తో పాటు ,ఆయన కూతురు డాక్టర్ కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలందరూ చీకొడుతున్నారని అన్నాడు. ఆనాడు ఎన్టీఆర్ ను నమ్మక ద్రోహం చేసి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి శ్రీహరి అని,అక్కడ పదవులుఅనుభవించి,మళ్ళీ చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడిచి కేసీర్ చంకల చేరాడని, బహుశా బిఆర్ఎస్ లో ఎవరికీ ఇవ్వ ని ప్రాధాన్యత, పదువులు అనుభవించి,కేసీర్ ను బ్లాక్ మెయిల్ చేసి ఎంపీ,ఎమ్మెల్సీఅయి ఉపముఖ్య మంత్రి అయి, బ్లాక్ మెయిల్ మహారాజు లాగా తన బిడ్డ కు కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ ఎంపీ టికెట్ తీసుకున్నా డని, అలాంటి నాయకుని కి వరంగల్ ప్రజలందరూ బుద్ధి చెప్పడానికి సిద్ధంగాఉన్నారని,కెసిఆర్ బలపరిచి న వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రజలందరు సిద్ధంగా ఉన్నార న్నారు. మనిషే తెలియని కావ్య కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వ డంతో ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని అన్నారు. చేటని, మాదిగలు ఎవ్వ రు కూడా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వెయ్యొద్దు అని అన్నారు.బిఆర్ ఎస్ పార్టీ ఘనపూర్ నియోజకవర్గంలో బలంగా ఉందని అన్నారు.ఎంపీ అభ్యర్థి గా సుధీర్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన భాద్యత మనమీదఉందని అన్నా రు. జిల్లా యూత్ నాయకులు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి , చిల్పూర్, మాజీ సర్పంచ్ రాజు,రాజవరం మాజీ ఎంపీ టీసీ శ్రీను,పల్లగుట్ట క్లస్టర్ ఇంచార్జిలు చొక్కయ్య, శ్రీను, కిష్టాజీగూడం అధ్యక్షుడు మచ్చ మల్లేష్ , ఇంచార్జి బాపు రెడ్డి , ఫతేపూర్ అధ్యక్షుడు ఉమ్లా, ఇంచార్జి శంకర్, మోహన్ , గార్లగడ్డ తండా క్లస్టర్ ఇంచార్జి మాలోతు నవీన్ నాయక్ , ఉప అధ్యక్షులు గుగులోత్ నాగేందర్ పార్టీ నాయకులు బూత్ కమిటీ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడిస్తేనే దేశంలో స్వేచ్ఛ

### ఈ పార్లమెంట్ ఎన్నికలు కీలకమైనవి

### కాంగ్రెస్ అభ్యర్థిని కావ్య ను గెలిపించండి

### స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడిస్తే దేశ ప్రజలకు స్వేచ్ఛ అందుతుందని స్టేషన్ఘనర్ ఎమ్మెల్యే కడియం శ్రీహ రి అన్నారు హనుమకొండ కనకదుర్గ కాలనీలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మీడియా సమావేశం నిర్వహించా రుమాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూదేశ భవిష్యత్తుకు 2024 పార్లమెంట్ ఎన్నికలు కీలకం అన్నారు బిజెపిని ఓడిస్తేనే దేశంలో స్వేచ్ఛ ,ప్రజాస్వామ్యం నిలబడతాయి .పదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి దేశానికి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు.తెలంగాణ ప్రశాంతంగా ఉండటం ఇష్టం లేని బీజేపీ.. మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని తహతహలాడు తుంది అన్నారుకాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంగళ సూత్రానికి భద్రత ఉండదనే విధంగా ప్రధాని మోదీ నీచ రాజకీయలు చేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ముస్లిం లీగ్ మేనిఫెస్టోగా పేర్కొంటున్నారు. కానీ మా మేనిఫెస్టో పంచ న్యాయ్ ద్వారా అణగారిన వర్గాల సంక్షేమం గురించి మాట్లా డుతుంది.కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పరోక్షంగా ఎత్తివేసే కుట్ర చేస్తోంది అన్నారుదేశం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చింది.బీజేపీ కుట్రల పట్ల భారత దేశ ప్రజలు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తమవ్వాలి.బిజెపి పాలనలో దళితులపై, ముస్లింలపై, క్రైస్తవుల పై దాడులు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయి.బీజేపీ మత విద్వేషాలను ఈ ఎన్నికల్లో ప్రజలు అడ్డుకోవాలి అని శ్రీహరి వివరించారుభారత సమగ్ర అభివృద్ధికి బీజేపీ పాలనలో చెప్పుకో దగ్గ ఒక్క పని చేయలేదు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు మోదీ కట్టబెడుతు న్నారు. తెలంగాణలో బిజెపి కి ఓటు అడిగే నైతిక అర్హత,హక్కు లేదు.పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి రెండు లక్షల చొప్పున రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఒక స్పష్టమైన ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.మే 13న కాంగ్రెస్ ఓటు వేసి బీజేపీ కి బుద్ధి చెప్పాలి అన్నారు కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు



**నెరడిగొండఏప్రిల్27(జనంసాక్షి)**ఎండతీవ్రత రోజూ రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సమస్య పరిష్కారానికి చర్యలో భాగంగా శనివారం రోజున మండలంలోని లఖంపూర్ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి గాను ఎంపిఓ దగ్గరుండి నూతన పంపు సెట్టు ఏర్పాటు చేసి వాటర్ పైప్ లైన్ వేయిం చారు.గ్రామాలలో పైప్ లైన్ చిన్న చిత్తక సమస్యలు ఉంటే సరిచే యాలని,ఉన్న బోర్లకు మరమ్మతులు చేయించి నీటి ఎద్దడి తలెత్తకుండా సమస్యలు పరిష్కరించాలని ఎంపిఓ లక్ష్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జీపీ ప్రత్యేక అధికారి ఎం పిఓ జీపీ సెక్రెటరీలు తదితరులు ఉన్నారు.

# టియన్జీఓస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో పశువైద్య దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)** ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా శాఖ అధ్యకుడు జి సత్యానా రాయణ కార్యదర్శి ఎస్.సతీష్ ల ఆధ్వర్యంలో కరీమాబాదులోని సీతా రామస్వామి గోశాలలో గోమాత లకు పూజ చేసి గోశాలలోని దాదాపు 50 గోవులకు లకు దాణ పంపిణి,బలవర్ధకమైన టానికులుక్యాల్షియం , మినరల్ సిరప్ మరియు మినరల్ మిక్సర్పచ్చి గడ్డి పంపిణీ చేసి ,పశుసంవర్ధక శాఖలో 40 సంవత్సరాల సుదీర్ఘ సేవ చేసి పదవీ విర మణ పొందిన శ్రీజుక్కోజు మోహన్ గారిని మరియు గోశాలలో గోవులకు సేవకులు పని చేస్తున్న చేరాలు ,కనకయ్య లను సన్మాని ంచడమైనది .ఈ కార్యక్రమంనకు మందుల పంపిణీ కి సహక రించిన ఇంటాస్, వేరిబ్యాక్ కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా రాష్ట్ర టీఎన్జీఓస్ పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేష్ విశిష్ట అతిధిగా వరంగల్ జిల్లా టీయన్జీఓస్ జిల్లా కార్యదర్శి శ్రీ గాజె వేణుగోపాల్ పాల్గొని వారు మాట్లాడుతూ పశువైద్య సేవాలో నాన్ గజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సేవలు మరువలేనివి,గోవులకు సేవ చేయడం ,అంటే భగవంతునికి సేవచేయడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షుడు ఎం.రమేష్ గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శుక్రుమియా , ఉపాధ్యక్షులు కవి కుమార్ , వెంకటయ్య గణేష్ లు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ,ఏప్రిల్27(జనం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీన రేగొండ మండల కేంద్రంలో నిర్వహి ంచబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు.సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.అందులో భాగంగానే శని వారం రేగొండ మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీ రోజున రేగొండ మండల కేంద్రంలోని పరకాల రోడ్డులోని నూతన పెట్రోల్ పంపు వెనకాల ఉన్న స్థలంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలనన్నారు. ప్రధాని మోదీని ఓడించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు.పదేళ్ల పాలనలో రాష్ట్రానికి బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు.సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వెనకాల ఉన్న స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ పరిశీలించారు.సభకు వివిధ రూట్లలో వచ్చే వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ చేసేలా చూడాలని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై రవి కుమార్ లకు ఎమ్మెల్యే సూచనలు చేశారు.సభ విజయ వంతం చెయ్యడం కొరకు వివిధ పనులకు కమిటీలను వేసి, స్థానిక నాయకులకు ఎమ్మెల్యే జీఎస్సార్ బాధ్యతలను అప్పగించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అప్పం కిషన్,గాజర్ల అశోక్, గుటోజు కిష్టయ్య,ప్రతాప్ రెడ్డి, బోయిన వినోద్ కుమార్,దామోదర్ గౌడ్,మైస బిక్షపతి, పట్టెం శంకర్,గండు తిరుపతి, గుండెబోయిన రమేష్,పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి




**నెరడిగొండ ఏప్రిల్27(జనంసాక్షి)**గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీయే ఉండాలని అందుచేత అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ మథుర నగర్ హనుమాన్ కాలనీలలో బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ తోపాటు బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందు కెళ్తుందని,ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిరోజూ 18గ ంటలు దేశ అభివృద్ధికోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు.గత పదేళ్ళలో ఒక్క అవినీతి మచ్చ అంటకుండా నీతి నిజాయితీతో పాలనను ప్రజలకు ఒక ప్రధానమంత్రి గా కాకుండా ప్రధాన సేవకునిగా అందిసున్నారని గుర్తుచేశారు. మళ్ళీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అందువలన అదిలాబాద్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాఘవులు రాజశేఖర్ సీనియర్ నాయకులు నారాయణ పరుశురాం సురేష్ శంకర్ మహేందర్ రెడ్డి కమల్ సింగ్ నరేందర్ గంగాధర్ శంకర్ కృష్ణ, భీంరావ్ రాజేశ్వర్ భూమేష్ లక్ష్మణ్ శ్రీను దేవ్ రావ్ జమీర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



**మల్హర్, ఫిబ్రవరి 27(జనంసాక్షి)**మలహార్ మండల కేంద్రము తాడిచర్ల, చిన్నతూండ్ల లో శని వారం పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెళ్లి ప్రజలను కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుకోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను ఆశీర్వదించి అధిక మెజారిటీ తో గెలిపించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్హర్ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తాజుద్దీన్,మల్కా ప్రసాద్, మాజి వార్డు సభ్యులు ఆకుల సదానందం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనం సాక్షి):** జయశ ంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాను ఎగురవేసి, స్వీట్లు పంచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు సాయంత్రం 4 గంటలకి హన్మకొండకి విచేస్తున్న సందర్భంగా పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గండ్ర నాయకులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన తెలంగాణ లారీ ఓనర్స్

## అసోసియేషన్ బాధ్యులు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో 'తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్' బాధ్యులు, సభ్యులు శనివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షక వర్గాల శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'శ్రామిక్ న్యాయ్' విప్లవాత్మకమైనదని అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ విజయానికి అంతా ఏకమై ముందుకు సాగుతామని ప్రకటించారు.తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, చైర్మన్ రామినేని శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ బారి, జనరల్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, ట్రెసరర్ గణేష్ యాదవ్, ముఖ్య సలహాదారు ఆవుల రామారావు, జాయింట్ సెక్రటరీ షకీల్ అహ్మద్ ( గోరా భాయ్) తదితరులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు....

## నూతన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



**నెరడిగొండ ఏప్రిల్27(జ నం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల నేప థ్య ంలో బోథ్ నియోజకవర్గ పరి ధిలో మండలంలోని సావుర్ గా ం గ్రామంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన పోలింగ్ కేంద్రా ల ను శనివారం రోజున మండల తహశీల్దార్ సంతోష్ రెడ్డి పరిశీలి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా 280 నంబర్ గల పోలింగ్ కేంద్రాన్ని సావుర్ గాం గ్రామ ంలో ఏర్పాటు చేశారు.గత ఎన్నికలలో బుగ్గారాం పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేవారు. దూరభారం తగ్గిందిని,వంద శాతం ఓటు హక్కును విని యోగించుకోవాలని తెలిపారు .పోలి ంగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఖచ్చితంగా ఉండేలా చర్యలు చేపట్టుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంపిడిఒ రాజ్ వీర్ ఎంపీఓ లక్ష్మన్ ఆర్ఐ నాగోరావు జీపీ సెక్రె టరీ మాజీ సర్పంచ్ జాధవ్ కల్యాణి మహేందర్ గ్రామ పెద్దలు నాయకులు నారాయణ స్వా మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి పరిశీలకులు రాజేంద్రవిజయ్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్27,జనంసాక్షి,,** పార్లమెంట్ ఎన్ని కలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ పార్ల మెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆయన ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై నోడల్ అది కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించాలని, ఎలాంటి లో టుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. ఈవిఎం లు, ఎన్నికల విధులు నిర్వర్తించే అధి కారుల రవాణా కోసం బస్ లను ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ బందో బస్తును ఏర్పాటు చేయాలనీ సూచించారు. అధికారులంతా సమన్వ యంతో పని చేయాలని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నం దున ఓటర్లను ఉదయం నుంచే ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత అవగహణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లకు సహాయం చేసేందుకు స్కౌట్లు, ఎన్ సీసీ విద్యార్థుల వంటి వారిని వాలింటర్లుగా నియమించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ, విద్వేష ప్రసం గాలను నివారించుటకై ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, వివిటి, ఎఫ్,ఎస్.టి టీంలను సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చెయాలని జిల్లాలోని ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, ఇప్పటి వరకు పట్టుబడ్డ నగదు, మద్యం, చెక్ పోస్టులు, వివిధ రకాల టీం లకు సంబందించిన వివరాలను వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్వో భుజంగ్ రావ్, ఆ ర్డీవో రత్నకళ్యాణి, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్పీ గంగారెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల లో మంచి నీటి కరువు

### కష్టాలు పడుతున్న గ్రామస్తులు



**మల్హర్, ఏప్రిల్ 27(జనంసాక్షి)** మం డల కేంద్ర మైన తాడిచర్ల గ్రామం లోని ఒడ్డేపల్లి, గౌండ్ల పల్లి, సిటీ పల్లి వరకు మానేరు నుంచి బోరు ద్వారా వచ్చే మంచి నీరును గ్రామం లోని ప్రజ లందరూ త్రాగే నీరు తెచ్చు కోనేవారు.గత మూడు రోజుల నుంచి మంచి నీళ్లు రాకపో వటం తో తాడి చర్ల వాసులకు మంచి నీటి కష్టాలతో ఇబ్బంది పడుచున్నారు.మంచి నీటి కొరకు పంట పొలాల లో ఉన్న బోరు దగ్గరికి వెళ్లి ప్రజలు త్రాగు నీరు తెచ్చు కోవాలి, లేదం టే పది రూపాయలు పెట్టి మినరల్ వాటరు కొనుక్కోవాలి. సామాన్యులు రోజు మంచినీళ్ల కొనాలిసిందేనా, అధికారులు స్పందించి మాకు మంచి నీటి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రభుత్వం ప్రజల కు మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి అని ప్రభుత్వం చెప్పుతుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.

# ఎన్నికల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

### ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చొరవ చూపాలి
### నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు
### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ఎర్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అనా న్రు. శనివారం జిల్లా పోలీసు కార్యాల యం లో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, ఎస్సైలతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కొత్తగూడలో వాహనాల తనిఖీలు

### లక్ష 37 వెయ్యిల నగదు స్వాధీనం:గూడూరు సిఐ బాబురావు



**కొత్తగూడ ఏప్రిల్ 27 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఎలాంటి ధ్రువపత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను అదుపులోకి తీసుకోవడం జరిగింది.గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలమేరకు కొత్తగూడలో వాహనాలను తనిఖీలు చేయడం జరిగిందని తనిఖీల్లో భాగంగా ఎలాంటి ధ్రువప త్రములు లేకుండా బ్యాగులో లక్ష 37 వేల 700రూపాయలు దొరకడం జరిగిందని అన్నా రు.ఆ వ్యక్తిని విచారించగా అతను రోడ్లకంటి.అనిల్ రెడ్డి (38) తండ్రి యాదవ రెడ్డి వృత్తి వ్యాపారం గ్రామం ఎ%శీ%చగూడెం చెప్పడం జరిగింది.దొరికిన రూపాయలను ములుగు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు.ఎలాంటి పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదును రవాణా చేయడం చట్టరీత్యా నేరంగా భావించి అలా ంటి నగదు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.అదేవిదంగా వాహనాలకు ధ్రువప త్రాలు నెంబర్ ప్లేట్లు కచ్చితంగా ఉండాలని అన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ వాహనాల తనిఖీల్లో కొత్తగూడ ఎస్ ఐ దిలీప్,గంగారం ఎస్ ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బలరాం కు పూర్తి మద్దతు సిపిఎం

**మహబూబాబాద్ ఏప్రిల్ 27 జనం సాక్షి :**మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో క్షేత్రస్థాయి సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల కార్యదర్శి కం దునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాను కోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బలరాం గెలుపు కోసం క్షేత్రస్థాయిలో సిపిఎం నాయకులు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం :లక్ష్మణ్ నాయక్



**మహబూబాబాద్ ఏప్రిల్ 27 జనంసాక్షి:** మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా గార్ల మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థులను నాయకులను స్మరిం చుకుని జెండా ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లా డుతూ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వం లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తకు పిలుపునిచ్చారు.త్యాగాల పునాదుల మీద పుట్టి ప్రత్యేక రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.ఎన్నో ఆటుపోట్లను అధిగమించి బలమైన పునాదులు వేసింది కార్యక ర్తలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ టౌన్ ప్రెసిడెంట్ గాజుల గణేష్ ప్రభాకర్ వెంకటేశ్వర్లు పాషా తాళ్లూరిరవీందర్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ప్రైవేట్ ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వైద్యాధికారులకు ఆదేశాలి చ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంకాన్ఫరెన్స్ హాల్లో శనివారం గర్భస్థ లింగ నిర్ధారణ చర్యలపై జిల్లా ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావుతో కలిసి జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టాలని లింగ నిర్ధారిత పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేసి శిక్ష పడేటట్టు చూడాలన్నారు .గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, వైద్యాధి కారులతో లింగ నిర్ధారిత, నిషేధిత చట్టాలపై అవగాహన కలిగించేందుకు విస్తృతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మొదటి కాన్పులో ఆడపిల్లలు కలిగిన దంపతుల వివరాలను ఏఎన్ఎం, ఆశ వర్కర్ల ద్వారా సేకరించాలని వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్కానింగ్ సెంటర్ లలో ఫామ్ -ఎఫ్ రికార్డుల నిర్వ హణ ,ఆన్లైన్ నమోదు, పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతి లేనిదే ఆసుపత్రులలో స్కానింగ్ మిషన్లను కొనడం, వినియోగించడం చేయరాదని పేర్కొన్నారు. లింగ నిర్ధారిత నిషేధిత చట్టంపై అవగాహన, అన్ వాంటెడ్ కిట్ వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చట్టం అమల్లో ఎన్జీవోల పాత్ర ముఖ్యమైనదని, వారిని భాగస్వాములు చేసి ఆడపిల్లల సంఖ్య తగ్గటం వలన సమాజంలో జరిగే పరిణామాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు మాట్లాడుతూజిల్లాస్థాయిలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రారంభించాలని,జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని బోర్డులు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద ఆసుపత్రులలో తనిఖీ నిర్వహించి వైద్యులకు లింగ నిర్ధారణ పరీక్షల చేస్తే విధించే శిక్షలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, అదనపు వైద్యశాఖ అధికారి కొమురయ్య, ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, డి.ఎస్.పి సంపత్ రావు, డెమో అధికారి శ్రీదేవి,మారి ఎన్జీవో సదానందం పాల్గొన్నారు.

# ఆడబిడ్డని ఆదరించండి భారీ మెజార్టీతో గెలిపించండి



**కోమరంభీం(జనం సాక్షి)** బేజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు కార్యకర్తలు బారిగా తరలివచ్చారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ను బారి మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.ఈకార్యక్రమాని ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వర్యులు సీతక్క గారికిఘనస్వాగతం పలికారు.ఈసంధర్భంగా మంత్రిసీతక్క మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు ఎలక్షన్ కోడ్ అయిన తర్వాత రైతు రుణమాఫీ కూడా చేస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వంతో ఎలాంటి అభివృద్ధి జరగదని అన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటామని ప్రజాసేవకే మా జీవితం అంకితం అని అన్నారు. గతంలో ఇచ్చినఇందిరమ్మ ఇండ్లే ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకే లాభం చేకూరుస్తుందని అన్నారు.మాజీఏమ్మెల్యే కోనేరుకోనప్ప.కాంగ్రెష్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జి రావి శ్రీనివాస్.మాట్లడుతు గతంలో చేసిన తప్పు మళ్ళీ జరగకుండా ఇసారికాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిర్పూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఆరోగ్యశ్రీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఏడు సంవత్సరాల పాటు కళాశాల విద్యార్థులకు భోజనం పెట్టి వారి యొక్క చదువులకు ఎంతో సహకరించాము గతంలో ఆసిఫాబాద్ జిల్లా ఫస్ట్ ర్యాంకు వచ్చేది అని అన్నారు. ప్రజల సేవ కోసం నిత్యం ప్రజల్లోనే ఉండి గెలిచినా ఓడిన మీకోసమే మీ అభివృద్ధి కోసం అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ ఒక ఆడబిడ్డ ఆదరించండి నిత్యం ప్రజల్లో ఉండి మీకు సేవ చేస్తా.అనితేలిపారు. అనంతరం పలు గ్రామాల నుండి పలు పార్టీలోని కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని కండువా కప్పి మంత్రి సీతక్క ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు. మాజీ జెడ్పి చైర్మన్ గణపతి. జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్. తదితర ప్రముఖ నాయకులు. నియోజవర్గ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో వాహనాల తనిఖీలు

## 50 వేలకు మించి నగదు రవాణా చేస్తే జప్తు చేస్తాం:చెన్నకేశవ రెడ్డి ఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారి



**కొత్తగూడ ఏప్రిల్ 27 జనంసాక్షి:**తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో మండల ఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారులు ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ ,గంగారం మండలంలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు.ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారి చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనము క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని 50 వేలకు మించి నగదును రవాణా చేసినట్లయితే జప్తు చేయడం జరుగుతుంది .సరైన పత్రాలతో రవాణా చేయాలని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్ద మొత్తంలో బట్టలు, వస్తువులు, బంగారం,వెండి,మద్యం రవాణా చేసినట్లయితే జప్తు చేసి ఎన్నికల అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడైనా మద్యం రవాణా జరిగిన పెద్ద మొత్తంలో వస్తువులు నిల్వ ఉన్న తక్షణమే సమాచారం అందించాలని కోరారు.ఈ తనిఖీ లలో ఏఎస్ఐలక్ష్మి ,సురేష్,నరేష్ పాల్గొన్నారు

# వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మహదేవపూర్ ఏప్రిల్ 27( జనం సాక్షి ).** మండలం అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బండంరాజిరెడ్డి -పుష్పలత రేండవ కుమారుడు గణేష్ వివాహ రిసెప్షన్ వేడుకలకు రాష్ట్ర ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాటారం మండల పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి (రిపోర్టర్) అయితరాజిరెడ్డి .మాజీ సర్పంచ్ వేమనూరు రమాదేవి శేఖర్ రెడ్డి. ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య. ఆకుతోట సుధాకర్. మండల యూత్ అధ్యక్షులు కట్కం అశోక్ మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ఈసీల పాత్ర కీలకమైనది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి




**ములుగు బ్యూరో ఏప్రిల్27 (జనం సాక్షి)**ములుగు జిల్లా ఉపాధి హామీ పథకము లో అన్ని పనులు ఆన్లైన్ లో చేసి నవలసి వుంటుది. కాబట్టి ఉ పాధి హామీ లో గణనీయమైన మార్పు తేవడం కోసం ఇసి ల పాత్ర ఎక్కువ గా వుంటది. పనులను వేగవంతం చేయడా నికి జిల్లా కలెక్టర్ ఇసి లకు లాప్టాప్ పంపిణీ చేయడం జరిగింది. దీని ద్వారా మండలాలలోని ఈసీలు ఉపాధి హామీ సంబంధించిన డాటా ఎంట్రీలను తదితర వివరాలను ఆన్లైన్ చేయడం కోసం ఇబ్బంది లేకుండా మండలంలోని అందరి ఈసీలకు జిల్లా కలెక్టర్ లాప్టాప్ లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిపిఓ మరియు లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**చిట్యాల ఏప్రిల్ 27 (జనంసాక్షి)** సీనియర్ పాత్రికేయులు క్రీస్తు శేషులు కొత్తూరు రాంరెడ్డి, మాస్ రాజయ్య జ్ఞాపకార్థంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు .వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలలో ఎక్కడ లేని విధంగా తన తోటి సీనియర్ జర్నలిస్టులు పనిచేసిన కీర్తిశేషులు కొత్తూరి రామ్ రెడ్డి, కీర్తిశేషులు మాసు రాజయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో ప్రారంభించడం గొప్ప విశేషమని ప్రెస్ క్లబ్ కమిటీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ,జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, టేకుమాట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,ముకిరాల మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, దెబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్త పెల్లి రాము, ,ఉపాధ్యక్షులు కాత్రేవుల ఐలయ్య,, ప్రధాన కార్యదర్శి చింతల మహేందర్, కోశాధికారి వెల్దండి సత్యం, కార్యవర్గ సభ్యులు, ఆకుల హరీష్, చింత కింది శ్రీనివాస్, గజనాల మహేందర్, పుల్ల రవితేజ, సామల ధనుంజయ ,కోడెల సదానందం ,చింతల రాజశేఖర్, గుర్రం శంకర్, ప్రెస్ క్లబ్ మాజీ రిపోర్టర్లు చింతల రమేష్, శృంగారపు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.